https://teluguislam.net



# చావు రావాలని కోరుకోరాదు

## 5వ అంశం:

చావు రావాలని కోరుకోరాదు.

عَنْ اَبِیْ هُرَيْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ لَا يَتَمَنَّيَنَّ اَحَدُكُمُ الْمَوْتَ إِمَّا مُحْسِنًا فَلَعَلَّهُ اَنْ يَزْدَادُ خَيْرًا وَ إِمَّا مُسِيْئًا فَلَعَلَّهُ اَنْ يَسْتَعْتِبَ.)) رَوَاهُ الْبُخَارِیُّ

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: చావు త్వరగా రాకుంటే దైవాన్ని క్షమాపణలు కోరుకునే అవకాశం ఉంటుంది. కనుక మీలో ఎవరూ కూడా త్వరగా చావు రావాలని కోరుకోరాదు.

(బుఖారీ)[1]

## 6వ అంశం:

భరించరాని ఇబ్బందిలో ఉన్నప్పుడు చావు గురించి క్రింది విధంగా ప్రార్థించాలి.

عَنْ اَنَسِ بْنِ مَالِكٍ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِیُّ ﷺ (( لَا يَتَمَنَّيَنَّ اَحَدُكُمُ الْمَوْتَ مِنْ ضُرٍّ اَصَابَهُ فَإِنْ كَانَ لَا بُدَّ فَاعِلًا فَلْيَقُلْ : اَللّٰهُمَّ اَحْيِنِیْ مَا كَانَتِ الْحَيَاةُ خَيْرًا لِّیْ وَ تَوَفَّنِیْ إِذَا كَانَتِ الْوَفَاةُ خَيْرًا لِّیْ . )) رَوَاهُ الْبُخَارِیُّ (2)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవరైనా బాధ లేక కష్టంలో ఉన్నప్పుడు చావుని కోరుకోరాదు. ఒకవేళ గత్యంతరం లేదనుకుంటే ఇలా వేడుకోవాలి.

"అల్లాహుమ్మ అహ్ యినీ మా కానతిల్ హయాతు ఖైరన్‌లీ
వ తవప్పనీ ఇజా కానతిల్ వఫాతు ఖైరన్ లీ"

(ఓ అల్లాహ్! జీవితం నాకు ప్రయోజనకరంగా ఉన్నంతవరకూ నన్ను బ్రతికించి ఉంచు. ఒకవేళ మరణమే నాకు ప్రయోజనకరమైతే మరణాన్ని ఇవ్వు". (బుఖారీ)[2]

عَنْ اَبِیْ هُرَيْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ سَمِعْتُ النَّبِیَّ ﷺ يَقُوْلُ ((وَالَّذِیْ نَفْسِیْ بِيَدِهٖ لَوَدِدْتُ اَنِّیْ اُقْتَلُ فِیْ سَبِيْلِ اللّٰهِ ثُمَّ اُحْیٰ ثُمَّ اُقْتَلُ ثُمَّ اُحْیٰ ثُمَّ اُقْتَلُ ثُمَّ اُحْیٰ ثُمَّ اُقْتَلُ .)) رَوَاهُ الْبُخَارِیُّ

1) జుబైదీ గారి సహీహ్ బుఖారీ (సంక్షిప్తం) 1960వ హదీసు
2) జుబైదీ గారి సహీహ్ బుఖారీ (సంక్షిప్తం) 1958వ హదీసు.

https://teluguislam.net



## 7వ అంశం:

అమరగతి (షహాదత్) నొందటం కోసం ప్రార్థించుకోవచ్చు.

దైవప్రవక్త (సల్లం) ఇలా అంటుండగా తాను విన్నానని అబూహురైరా (రజి) తెలియజేశారు: ఎవరి చేతిలోనయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. అల్లాహ్ మార్గంలో చంపబడి తిరిగి బతకాలనీ, మళ్లీ చంపబడి మళ్లీ బతకాలనీ, మళ్లీ చంపబడి మళ్లీ బతకాలనీ, మళ్లీ చంపబడాలని నాకు కోరికగా ఉంది. (బుఖారీ)[1]

## 8వ అంశం:

మరణాన్ని తమపాలిట శుభదాయకం చేసుకోవటానికి ఈ క్రింది దుఆ చేయాలి

عَنْ اَبِیْ هُرَيْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ : كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ يَقُوْلُ (( اَللّٰهُمَّ اَصْلِحْ لِیْ دِيْنِیَ الَّذِیْ هُوَ عِصْمَةُ اَمْرِیْ وَ اَصْلِحْ لِیْ دُنْيَایَ الَّتِیْ فِيْهَا مَعَاشِیْ وَ اَصْلِحْ لِیْ آخِرَتِیَ الَّتِیْ فِيْهَا مَعَادِیْ وَ اجْعَلِ الْحَيَاةَ زِيَادَةً لِیْ فِیْ كُلِّ خَيْرٍ وَاجْعَلِ الْمَوْتَ رَاحَةً لِّیْ مِنْ كُلِّ شَرٍّ. )) رَوَاهُ مُسْلِمٌ (2)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థించేవారు:

అల్లాహుమ్మ అస్లిహ్ లీ దీనియల్లజీ హువ ఇస్మతు అమ్ రీ వ
అస్లిహ్ లీ దున్ యాయల్లతీ ఫీహా మఆషీ వ అస్లిహ్ లీ
ఆఖిరతియల్లతీ ఫీహా మఆదీ వజ్ అలిల్ హయాత జియాదతన్
లీ ఫీకుల్లి ఖైరిన్ వజ్ అలిల్ మౌత రాహతన్ లీ మిన్ కుల్లి షర్రిన్.

ఓ అల్లాహ్! నా ధర్మాన్ని సంస్కరించు. నా సత్పరిణామాన్ని రక్షించేది అదే. నా ప్రపంచ జీవితాన్ని చక్కబెట్టు. ఎందుకంటే అందులో నా జీవనోపాధి ఉంది. నా పరలోక జీవితాన్ని చక్కదిద్దు. ఎందుకంటే మరణించిన తర్వాత నేను తిరిగి అక్కడికే వెళ్ళవలసి ఉంది. నా జీవితాన్ని నా పాలిట మరింత ప్రయోజనకారిగా తీర్చిదిద్దు. అన్నిరకాల చెడుల నుండి నన్ను నేను కాపాడుకోవటానికి వీలుగా మరణాన్ని నాకొరకు సుఖవంతం చెయ్యి. (ముస్లిం)[2]

---

1) కితాబుల్ జిహాద్ బాబు తమన్నిషహాదహ్

2) అల్ బానీగారి సహీహ్ ముస్లిం (సంక్షిప్తం) 1869వ హదీసు.